4. Candidates are required to apply in the prescribed form (of any of the Railway Service Commissions including application form prescribed by the North — East Frontier Railway Recruitment Committee) which is obtainable in person from important Railway Station, on paymentof RUPEES TWO (FIFTY Paise for Scheduled Castes/Scheduled Tribe Candidates,displaced persons from East Pakistan, migrants from Burma and Ceylon as indicated in Para 3 (a) (i) and (e) (i) and (ii) above) as examination fee. Residents in Andaman and Nicobar Islands and Indians undergoing training abroad may apply on plain paper, remitting to the Secretary, the examination fee of Rs. 2/- or paise fifty as the case may be. Application form can also be had from this Commission BY REGISTERED POST or remittance BY MONEY ORDER ONLY of Rs 3.25. and Rs. 1.75 respectively which in itself include the examination fee of Rs. 2 or 50 paise and postage charges. The Money Order should be sent to the Secretary, Railway Service Commission, Madras-6. Complete address in Block letters as also the number and denomination of the form required must be furnished on the Money Order Coupon; otherwise the Money Order will not be accepted. The Commission do not accept any responsibility for any delay that might take place in the receipt of application form.

5. Candidates must strictly adhere to the "Instructions to Candidates" attached to the application forms. They must also attach to their applications copies of certificates in supportof educational/ technical qualifications, age, experience, sports etc. duly attested by any of the officers mentioned in item 4 of the "Instructions to Candidates". Besides the photograph to be affixed in the Application Form, a candidate must send an extra copy (i. e. 2 copies in all) of his recent photograph along with the application for Categories 20, 21, 22, 26 and 28. For other categories 18, 19, 23, 24, 25 and 27 a candidate must send two extra copies (i. e. 3 in all) of his photograph.

6. Every individual appointed to the above posts shall if so required, be liable for military service in the Railway Engineer Units of the Territorial Army for a period of 7 years in the Territorial Army Service and 8 years in the Territorial Army Reserve or for such periods as may be laid down in this behalf from time to time.

7. Separate application should be submitted for each category. The cover containing the application should be addressed to the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, CATHEDRAL ROAD, MADRAS-6.

కావలెను

షర్టు మరియు పాంటు బట్టలు విక్రయించి, నెలకు రు. 300 సంపాదించుకొనే సామర్థ్యం గలవారు కావలెను. కాంటాక్ట్: Society Textile Mills, Ludhiana.

లాటరీ టిక్కెట్టు

అనేకులు లాటరీ టిక్కెట్లు అమ్ముతున్నారు కాని అదృష్టవంతులైన టిక్కెట్లు మీవద్ద లభించును. ఒక్కొక్క టిక్కెట్టు రు. 1/- 13 టిక్కెట్లు గల సెట్టు 1 కి రు 13/- పోస్టేజి అదనం. Asha Agencies 102 LinghiChetty St., Madras1

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్ట్రీట్‌స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దివిషియాల్ రోడ్, పారీస్-1. స్టోయిట్స్/మద్రాసు

"S. S. మెంజిఫారి"

సైనిక ప్రయాణీకులతో, సరుకులతో సింగపూరు, పోర్టు స్విటన్‌హాం, పినాంగుల నుండి ప్రయాణమై, పారిస్ మద్రాసు రేవునకు తేది 12-10 69 న 7 గంటలకు వచ్చి చేరుకొనును. నౌకరేవు చేరుకొనగానే, ప్రయాణీకులు నౌకనుండి దింపివేయబడుదురు. మద్రాస్ ప్రయాణీకులు నార్వుకేలో దింపబడుదురు.

ఏజెంట్లు:
జే.సి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో.
41, లింగచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 25756 (5 Lines) | తంతి: 'SHIPINDIA'
పండగశాలై, నాగపట్టణము
ఫోన్: 272 తంతి: 'SHIPINDIA'

రాష్ట్రవ్యాప్తంగా గాంధీ శతజయంతి

విజయవాడ, అక్టోబరు 10: గాంధీజీ శతజయంత్యుత్సవాన్ని ఆంధ్రప్రదేశ్‌లో పలు మహాసభలు అట్టహాసంతో, భక్తి ప్రపత్తులతో జరుపుతున్నారు. పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, గాంధీజీ ఆశయాల అమలుకు ప్రతిజ్ఞ చేయడం జరుగుతున్నారు.

రాజమండ్రిలో

రాజమండ్రి: — మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా ఎల్. డి. ఓ. అధ్యక్షుడిగా వివిధ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం సంఘం వారి అధ్యక్షులు లక్ష్మీపురం 2వ వీధిలోని నివాసంలో జరిగింది. గ్రీన్ సంస్థ సంస్థల వారు పండ్లు పంచి పెట్టారు.

నవీన రీజనల్ థియేటర్‌లో జరిగిన సభలో గ్రామాల నిర్మాణ కార్యక్రమ, శ్రీదాసిక కార్యక్రమాలు ప్రకటించారు. ఎస్.పి. పి. లో శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణ అధ్యక్షతన సూత్రధారుల సమావేశం జరిగింది.

లయన్స్ క్లబ్ వారు దేవి చౌక్‌లో కుష్ఠు నివారణ కేంద్రాన్ని ప్రారంభించారు. పండ్ల పర్యాటకుల సంఘం వారు అనుమర్రులో ని లోగిళ్లకు పండ్లు పంచిపెట్టారు. పిఠాపురం పర్యాటకులు పాటశాల బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టారు ఆ తర్వాత గాంధీ బొమ్మలో పెద్ద పూలదండ వేశారు. సుబ్రహ్మణ్యం మైదానంలో మహిళా కాంగ్రెసు ఆధ్వర్యాన మహిళల సభ జరిగింది. కర్నూల్ డి. ఎస్. రాజం. పి. అధ్యక్షతన 30 మంది స్త్రీలు తమ మాధురులను అర్పించారు. శాలపాలలో పత్రంలో పాల్గొన్నారు. శ్రీ క్రొవ్విడి లింగరాజు 1921 నుంచి 1942 వరకు జరిగిన చరిత్రను వివరించారు. పి. పి. సి. నిర్వాహక కార్యదర్శి శ్రీ వి. ఎల్. సుందరరావు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ వీరభద్రరావు, డాక్టర్ నాగేశ్వరరావు, సమ్మాద్ అబ్దుల్లా కెరాండ్ కోలమన్, శ్రీ ప్రభాకర వాజపేయి ఎం ఎల్. ఎ. శ్రీ బాలాజీ దాస్, శ్రీ సూర్యనారాయణ, శ్రీ వెంకట్రామయ్య, శ్రీమతి విజేతదేవి ప్రసంగించారు, పట్టణ హాస్టళ్ల సంఘం వారు అధ్యక్షుడు అప్పారావు కార్యదర్శి చరణ నాయక్ కర్వాన సెంట్రల్ జైలులోని కైదీలకు పుస్తకాలు, అర్జీలు పంచిపెట్టారు (స్వ. వి.)

• • •

రాజమండ్రిలోని దాక్షిణాత్య కళా సంస్థ వారు 3వ తేదీ సాయంత్రం, స్థానిక ఎన్. జి. వో. హాలులో, తమ సంఘ వార్షికోత్సవమూ—గాంధీ శతజయంత్యుత్సవమూ శ్రీ పి. జి. శ్రీనివాస్ (కేంద్ర కస్టమ్స్ అప్పీలేటు కలెక్టరు) అధ్యక్షతన జరుపుకున్నారు.

సంఘాధ్యక్షులు శ్రీ జయరాజు, ఉపాధ్యక్షుడు శ్రీ దక్షిణామూర్తి, కార్యదర్శి శ్రీ బాల సుందరం అతిథులకు స్వాగతంచెప్పారు.

శ్రీమతి అద్దేపల్లి విజేతదేవి, శ్రీ గంధం సీతారామాంజనేయులు, టెలిగ్రాఫు డివిజనల్ యింజనీరు శ్రీ డి. రామరత్నం, దక్షిణ మధ్యతైల్యే సిబ్బంది సంఘ కార్యదర్శి శ్రీ పి. రామనాథన్ గార్లు గాంధీజీ జీవితం—ఆయన పరిపూర్ణ మానవత్వం — మారు మూలలున్న పల్లెలూ కోనలలోని నిరక్షర రాస్య జనాన్ని కూడా ఆకర్షించిన ఆ మహాత్ముని బోధనలు — సత్యం — అహింస మానవసేవ లక్ష్యాల గురించి వివరించారు.

కుమారి తంగిరాల సత్యవాణి కూచిపూడి తరహా నాట్యాలు సభ సదుల ప్రశంసకు పాత్రమైనవి. కుమారి శోభ భరత నాట్యం బాగుంది. (స్వ. వి)

ఏలూరు

గాంధి శతజయంత్యుత్సవములు ఏలూరు పట్టణంలో ప.గో. జిల్లా, ఏలూరు పట్టణ కాంగ్రెసు సంఘాలు, యువజన కాంగ్రెసు, వ్యవసాయ కూలీ కాంగ్రెసు, ప.గో. జిల్లా మోటబడిన బాలుర కాంగ్రెసు, జాతీయ గ్రేడ్ యూనియన్ సంఘాల సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడ్డాయి.

ఉదయం జిల్లా కాంగ్రెసు కార్యాలయం వద్ద గాంధిపూజ, సర్వమత ప్రార్థనలు జరుపబడ్డాయి. సాయంకాలం శ్రీ గాంధి జాతీయ విద్యాలయంలో శ్రీ పిలకూటేటి వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన సభ జరుపబడింది. సర్వశ్రీ పూలే వెంకట నారాయణ, గరికపాటి అగ్నిహోత్రుడు, గోపాలని వెంకట తమయ్య అయినా అధ్యక్షులు, సుబ్రమణ్యం గంగరాజగార్లు ఉపన్యసించారు.

గుండుగొలను

గుండుగొలను గ్రామంలో శ్రీ బర్ల సత్యరాజారావు అధ్యక్షతన, వేరాజీ యువజన సంఘం వారు జరిపిన సభలో ఏర్పాటు చేశారు. సభలో సర్వశ్రీ ఎం. చంద్రశేఖర్, వద్దాల రామప్పారావు గొట్టాబత్తుల, సుబ్రహ్మణ్యం వెంకట రమణమూర్తిగార్లు గాంధిజీని గురించి మాట్లాడారు.

సాయంకాలం గాంధిజీ శిలాస్థాపం గ్రామపుర వీధులలో పూలేగింపబడిన అనంతరం భోగరాజు రామలింగారావుగారికి పెద్దలు ప్రదర్శించబడింది. రాత్రి 'మాతలవ నాటకం ప్రదర్శింపబడింది.

ఉదయం, తణుకులో పంచాయితీ సమితి సమావేశాలలోను, శ్రీ లక్ష్మీ నృసింహ విద్యాపీఠపు పాఠశాలలోను పతాకావిష్కరణలు జరుపబడింది. బాల బాలికలు గాంధిజీ సూక్తులు, నినాదాలు ప్రకటిస్తూ గుర్జలపై వ్రాసి పూలేగించారు. సాయంత్రం శ్రీ భోగవాజపాపయ్యపంతులవారి ప్రసంగం తరువాత శ్రీ చంద్రశేఖర్ ప్రతిజ్ఞ ఆందరిచేతనూ చేయించారు. (స్వ. వి)

పెద్దాపురంలో

పెద్దాపురం గాంధి శతజయంత్యుత్సవాలు రూపొందించుటలో పెద్ద పెద్దపుర పట్టణంలో పెద్ద పెద్దపుర ఇంటి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పుట్టిన రోజుతో ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ఇంటి నిర్మాణానికి శ్రీ గిరి మొదటి సారి యంత్రం శంకుస్థాపన జరిపారు.

కోయంబత్తూరు పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. నాయుడు డిజైన్ చేసిన ఈ మోడల్ నమూనా ఇంటిని ఇంజి, సిమెంటు మిక్సింగ్ మెషీనుతో రు. 4 వేల ఖర్చుతో 24 గంటలలోనిర్మించారు.

ప్రారంభోత్సవ సందర్భంగా లక్ష్మీపురి ప్రజలంగమ్మా, పేదలుకూడ గృహనిర్మాణ పథకాలను వినియోగించుకోవలసిన ఆవశ్యకతను వివరించారు. దేశంలో ఎక్కడా కూడా మురికివాడలు ఉండరాదని, అతిపేదలకుసైతం స్వంత ఇల్లు ఉండాలని ఆయన అన్నారు.

కొన్ని సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు ఇరవాలి చౌకరకం ఇళ్లు కట్టించి ఇచ్చి, లేకపోయినందులో వాటి అరిసేసు వసూలు చేసే పద్ధతిని ప్రవేశపెట్టడంలో ముందడుగు వేయవలసిందని శ్రీ గిరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

అంతకు మునుపు శ్రీ జి. డి. నాయుడు ఇంటి డిజైన్ వివరాలు తెల్పి, దేశంలో గృహవసతి ఆవసరాల దృష్ట్యా శీఘ్రంగా చౌకధరలో ఇళ్లు కట్టడం అవసరమన్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు.

—:o:—

భాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కు 1 లక్ష రూపాయల నిధి

విజయవాడ విచ్చేయు సందర్భ లో సమర్పణ : సన్మాన కృషి ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 10: భాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ నవంబరు మొదట వారంలో విజయవాడ విచ్చేసేటప్పుడు వారికి ఘన మైన స్వాగతం యివ్వటానికి, లక్ష రూపాయల నిధి సమర్పించటానికి యిక్కడి చురుకుగా ప్రయత్నం ప్రారంభమయింది.

నిన్న రాత్రి కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు యిక్కడ అనేక వర్తక, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీగఫార్‌ఖాన్ హైదరాబాద్, విజయవాడకు మాత్రమే వస్తున్నారని ఇది విజయవాడ పౌరులకు గర్వ కారణమన్నారు.

80 సంవత్సరాల వయస్సుగల సరిహద్దు గాంధి 80 లక్షల రూపాయిలనిధి దేశంమొత్తం మీద సమర్పించాలని, అందులో ఆంధ్రప్రదేశ్ తరపున 8 లక్షల రూపాయలు, విజయవాడ పట్టణ ప్రాంతం తరపున 1 లక్ష రూపాయల నిధి సమర్పించాలని నిర్ణయించడం జరిగిందని యూ సందర్భంలో డా: కె. ఎల్. రావు వివరించారు.

—:o:—

కర్నూలు తాలూకా అటవీ భూములు పంపకంకోసం విప సి కమ్యూనిస్టుల విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబర్ 10: నాగిరెడ్డిగారి కి చెందిన విప్లవ కమ్యూనిస్టు పార్టీకి చెందిన 200 మంది వ్యవసాయ కూలీలు నిన్న కలెక్టరు కార్యాలయానికి వూరేగింపుగా వెళ్లారు. కర్నూలు తాలూకాలో అడవిని చేదించి భూములు లేని రైతులకు వ్యవసాయ కూలీలకు భూముల పంపిణీ చేయాలని వినతి పత్రం సమర్పించారు.

అటవీ భూములలోకి అక్రమంగా ప్రవేశించినవారిపై చర్య తీసుకోవాలనీ, డిటెన్యూలను విడుదల చేయాలనీ పార్టీకి చెందిన నాయకులన్నారు. అలాగే రద్దుచేయాలని కూడా కోరారు.

—:o:—

పశ్చిమ గోదావరి రజక మహాసభ

విజయవాడ, అక్టోబరు 10 : పశ్చిమ గోదావరి జిల్లా రజకుల సేవాసంఘ మహాసభల ఆంధ్రప్రదేశ్ రజకుల సేవాసంఘ కార్యవర్గ సమావేశాలు ఈనెల 26వ తేదీన పాలకొల్లులో శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతాయి. మహాసభలకు పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చేగొండి వెంకట హరిరామ జోగయ్య అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర రజకుల సేవా సంఘం అధ్యక్షులు శ్రీ పేమవరపు వేంకటేశ్వర్లు మహాసభ ప్రారంభిస్తారు. స్వాగతోపన్యాసకులు శ్రీ చింతనాల వీరయ్య (ఆంధ్రప్రదేశ్ రజకుల సేవా సంఘం అధ్యక్షులు)

చికాగో, అక్టోబరు 10: చికాగోలో ఉత్తర ప్రాంతపు మొన్నటి పోలీసులకు ప్రదర్శకులకు అనేక పర్యాయాలు జరిగిన ఘర్షణలు ఉధృతం పక్షాల రాబుల పీఠితంగా ఇద్దరు గుర్తు తెలియని గురి అయినారు. ముగ్గురు పోలీసుల సహా పలువురు గాయపడ్డారు. దేశవ్యాప్త సంప్రదింపు సభ పూలేగింపు తమ నిరసనను అల్లర్లుగా పరిణమించాయి.

రోపు వారికి మాత్రమే వర్తించే ఈ పథకాన్ని రాష్ట్రంలో మొదటగా నెల్లూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలుపరుస్తున్నారు. సభకు నేదురు దశరథరామిరెడ్డి అధ్యక్షత వహించారు. (స్వ వి)

హైదరాబాద్‌లో చౌకధర ఇళ్లు

సమీక్షా రాష్ట్రపతి వి ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టోబరు 10: ఖైరతాబాద్ (గాంధీనగర్) నిర్మించబడినమూడు వారి ధర ఇంటికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న శిలాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ఇంటి నిర్మాణానికి శ్రీ గిరి మొదటి సారి యంత్రం శంకుస్థాపన జరిపారు.

కోయంబత్తూరు పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. నాయుడు డిజైన్ చేసిన ఈ మోడల్ నమూనా ఇంటిని ఇంజి, సిమెంటు మిక్సింగ్ మెషీనుతో రు. 4 వేల ఖర్చులో 24 గంటలలోనిర్మించారు.

ప్రారంభోత్సవ సందర్భంగా లక్ష్మీపురి ప్రజలంగమ్మా, పేదలుకూడ గృహనిర్మాణ పథకాలను వినియోగించుకోవలసిన ఆవశ్యకతను వివరించారు. దేశంలో ఎక్కడా కూడా మురికివాడలు ఉండరాదని, అతిపేదలకుసైతంస్వంత ఇళ్లు ఉండాలని ఆయన అన్నారు.

కొన్ని సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు ఇరవాలి చౌకరకం ఇళ్లు కట్టించి ఇచ్చి, లేకపోయినందులో వాటి అరిసేసు వసూలు చేసే పద్ధతిని ప్రవేశపెట్టడంలో ముందడుగు వేయవలసిందని శ్రీ గిరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

అంతకు మునుపు శ్రీ జి. డి. నాయుడు ఇంటి డిజైన్ వివరాలు తెల్పి, దేశంలో గృహవసతి ఆవసరాల దృష్ట్యా శీఘ్రంగా చౌకధరలో ఇళ్లు కట్టడం అవసరమన్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు.

—:o:—

భాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కు 1 లక్ష రూపాయల నిధి

విజయవాడ విచ్చేయు సందర్భ లో సమర్పణ : సన్మాన కృషి ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 10: భాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ నవంబరు మొదట వారంలో విజయవాడ విచ్చేసేటప్పుడు వారికి ఘనమైన స్వాగతం యివ్వటానికి, లక్ష రూపాయల నిధి సమర్పించటానికి యిక్కడి చురుకుగా ప్రయత్నం ప్రారంభమయింది.

నిన్న రాత్రి కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు యిక్కడ అనేక వర్తక, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీగఫార్‌ఖాన్ హైదరాబాద్, విజయవాడకు మాత్రమే వస్తున్నారని ఇది విజయవాడ పౌరులకు గర్వ కారణమన్నారు.

80 సంవత్సరాల వయస్సుగల సరిహద్దు గాంధి 80 లక్షల రూపాయిలనిధి దేశంమొత్తం మీద సమర్పించాలని, అందులో ఆంధ్రప్రదేశ్ తరపున 8 లక్షల రూపాయలు, విజయవాడ పట్టణ ప్రాంతం తరపున 1 లక్ష రూపాయల నిధి సమర్పించాలని నిర్ణయించడం జరిగిందని యూ సందర్భంలో డా: కె. ఎల్. రావు వివరించారు.

—:o:—

కర్నూలు తాలూకా అటవీ భూములు పంపకంకోసం విప సి కమ్యూనిస్టుల విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబర్ 10: నాగిరెడ్డిగారి కి చెందిన విప్లవ కమ్యూనిస్టు పార్టీకి చెందిన 200 మంది వ్యవసాయ కూలీలు నిన్న కలెక్టరు కార్యాలయానికి వూరేగింపుగా వెళ్లారు. కర్నూలు తాలూకాలో అడవిని చేదించి భూములు లేని రైతులకు వ్యవసాయ కూలీలకు భూముల పంపిణీ చేయాలని వినతి పత్రం సమర్పించారు.

అటవీ భూములలోకి అక్రమంగా ప్రవేశించినవారిపై చర్య తీసుకోవాలనీ, డిటెన్యూలను విడుదల చేయాలనీ పార్టీకి చెందిన నాయకులన్నారు. అలాగే రద్దుచేయాలని కూడా కోరారు.

—:o:—

పశ్చిమ గోదావరి రజక మహాసభ

విజయవాడ, అక్టోబరు 10 : పశ్చిమ గోదావరి జిల్లా రజకుల సేవాసంఘ మహాసభల ఆంధ్రప్రదేశ్ రజకుల సేవాసంఘ కార్యవర్గ సమావేశాలు ఈనెల 26వ తేదీన పాలకొల్లులో శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతాయి. మహాసభలకు పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చేగొండి వెంకట హరిరామ జోగయ్య అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర రజకుల సేవా సంఘం అధ్యక్షులు శ్రీ పేమవరపు వేంకటేశ్వర్లు మహాసభ ప్రారంభిస్తారు. స్వాగతోపన్యాసకులు శ్రీ చింతనాల వీరయ్య (ఆంధ్రప్రదేశ్ రజకుల సేవా సంఘం అధ్యక్షులు)

చికాగో, అక్టోబరు 10: చికాగోలో ఉత్తర ప్రాంతపు మొన్నటి పోలీసులకు ప్రదర్శకులకు అనేక పర్యాయాలు జరిగిన ఘర్షణలు ఉధృతం పక్షాల రాబుల పీఠితంగా ఇద్దరు గుర్తు తెలియని గురి అయినారు. ముగ్గురు పోలీసుల సహా పలువురు గాయపడ్డారు. దేశవ్యాప్త సంప్రదింపు సభ పూలేగింపు తమ నిరసనను అల్లర్లుగా పరిణమించాయి.

తొలిశంకకు త్వరగా సమర్థమైన హెడన్‌సాత్ చికిత్సను పొందండి — శస్త్రచికిత్స అవసరములేదు!

I. DOL-327 TEL

ప్రకటన

వి. జెజవాడ మెడికల్ స్టోర్స్ పెద్దబజారు షాపులో బి జనరల్ టానిక్ సీసా కొనువారికి బి జనరల్ టేబ్లెట్టు ఉచితముగా యివ్వబడును. ఫోన్ 3487
ముగింపు తేది. 31—12—69
జి. ఆర్. కె. శర్మ, మేనేజరు

రేడియో ట్రాన్సిస్టరు కోర్సు

4 మాసములలో రేడియోలు, ట్రాన్సిస్టర్లు తయారు చేయుట రిపేరు చేయుటలో పూర్తి శిక్షణ ఇవ్వబడును. వివరములకు 20 పైసల కవరు పంపవలెను.
బ్రిటిష్ రేడియో ఇండస్ట్రీస్, దుర్గా అగ్రహారం, విజయవాడ—2

కావలెను

టెల్కోగాన్ సిగ్నల్స్, టెలిఫోన్, వైర్‌లెస్ ఆపరేటర్లు, స్టేషన్‌మాస్టర్లు (ట్రయినింగుకు P U C S.S.L.C., H. S. C., MATRIC. (Pass or fail) అయినఅభ్యర్థుల కావలయును. అడ్మిషన్కై 1రూ.MOచేయండి. I. T. T. College. Arundlepet. 1st line, Guntur-2.

హోమియోపతి

హోమియోపతి కోర్సు పోస్టుద్వారా చదివి, M. D. H., Diploma పొందండి. ఉచిత ప్రాస్పె

సెలవు

11-10-69వ తేదీ శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా మా కార్యాలయానికి సెలవు 12 వ తేదీగల పత్రిక వెలువడదు.

మేనేజర్
ఆంధ్రపత్రిక

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్ నామ సం భాద్రపద బ. అమావాస్య

1969 సం. అక్టోబరు 11 శనివారం
శని : అమావాస్య : వ 3.09, హస్త వ. 1.03, వర్జ్యం: రా. 9.04 మొదలు 10.40 వరకు.

1969 సం. అక్టోబర్ 12 ఆదివారం
ఆది: పాడ్యమి: వ 2.19, చిత్త: వ.12.59, వర్జ్యం: సా. 6.27 మొదలు 8.01 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి మొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు ద
కొరులకు వలదు సేయుకునికి
పరాయణము పరమధర్మ పథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ శోభకృత్ నామ సం. భాద్రపద బ. అమావాస్య: శనివారం

రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధి మండలి

—:o:—

రాయలసీమ అనబడుతున్న నాలుగుజిల్లాలకు ఒక ప్రణాళిక, అభివృద్ధి మండలి ఈ నెల 6 వ తారీఖున ఏర్పాటుచేయబడింది. ఇందుకుసంబంధించిన ఒక ప్రకటనను ముఖ్యమంత్రి ఆరోజున చేశారు. ఈ ప్రణాళిక, అభివృద్ధిమండలిలో ఎవరు సభ్యులుగా ఉంటారు, అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా ఎవరెవరు పనిచేస్తారు, ఈ అభివృద్ధిమండలి కార్యవర్గంలో సభ్యులు ఎవరెవరు, మొదలైన అన్ని విషయాలను ఆ ప్రకటన సందర్భంలో ముఖ్యమంత్రి వివరించారు. అంతకు ముందు ఒకప్పుడు నెల్లూరు జిల్లా వారు కొందరు తమ జిల్లాను గూడా రాయలసీమ బోర్డులో చేర్చవలసిందిగా కోరిఉన్నందువల్ల ఈ ప్రకటన వసంలో ఆ జిల్లాను ఈ ప్రణాళిక, అభివృద్ధిమండలి ఎందుకు చేర్చలేదు గూడా ముఖ్యమంత్రి వివరించవలసి వచ్చింది.

ఈ వివరణలో ముఖ్యమంత్రి ఒకమాట చెప్పారు; రాష్ట్రంలో రాయలసీమ విషయం ప్రత్యేకంగా చేరన్నారు. అది నిజమే. దానితో ఈ నెల్లూరు జిల్లా రాష్ట్రంలోని "ఇతర అనావృష్టి ప్రాంతాల" క్రిందకు వస్తుందని అర్థం వచ్చేసింది. తెలంగాణా అన్నదానికి అదివరకే ఒక ప్రాంతీయసంఘం అంటూ ఉన్నందువల్ల, ఇప్పుడు రాయలసీమ నాలుగుజిల్లాలకు ఒక ప్రణాళిక, అభివృద్ధిమండలి వేయబడినందువల్ల, "తక్కిన అనావృష్టి ప్రాంతాలు" అన్న మాటకు కోస్తాజిల్లాలలోని అనావృష్టి ప్రాంతాలన్న అర్థం స్పష్టపడుతున్నది. దీనినిబట్టి రాష్ట్రంలో తెలంగాణా వేరు, రాయలసీమ వేరు, కోస్తా ప్రాంతాలు వేరు అన్న విభక్తార్థం ఏర్పడిపోయే అవకాశం ఇక్కడ తటస్థం అవుతున్నది. అందువల్లనే ఆ కోస్తా ప్రాంతాలకు గూడా "ప్రత్యేక కేటాయింపులు" అని అనడం కన్నా; వేరే బోర్డునో దేనినో ఒక దాన్ని ఏర్పాటుచేసి ఉన్నట్లయితే అది ఒక వద్ధతిగా ఉండేది.

అసలు కాయలసీమవారు తమకు అభివృద్ధి మండలి కావాలని కోరారు. అయితే దానికి ఒక శాసనం మొదలైనవి కావాలన్న కారణంవల్ల జరిగేవన్నటికి ఆలస్యం అయిపోతుంది. గనుక, ఇప్పుడు ఈ రకం మండలిని ఏర్పాటు చేశాము అంటున్నారు. అయితే ఆ బోర్డు ఎప్పుడు ఏర్పడేది మాత్రం చెప్పలేదు. మరి ఇందును గురించి రాయలసీమలో ఒక ఉద్యమం సాగుతూఉన్న విషయం కూడా ఇక్కడ ఒకటిఉంది. దానిని అట్లా ఉంచినప్పుడు ఈ ఏర్పాటు చేయబడిన మండలి హక్కులు అధికారాలు ఏమిటో స్పష్టంగా లేవు. ముఖ్యమంత్రి చెప్పిన దానినిబట్టి ఈ మండలి, ఈ మండలి కార్యవర్గము ప్రభుత్వానికి నాలుగవ ప్రణాళికలో చేర్చవలసిన సిఫార్సులను కొన్నింటిని గురించిన అభిప్రాయాన్ని లేక 'ఐడియా' ను తెలియచేయవలసి ఉంటుంది. అయితే ఆ 'ఐడియా'ను ప్రభుత్వం విధిగా ఆమోదించి నాల్గవ ప్రణాళికలో చేరుస్తుందా? లేక ఆ సిఫార్సులను పరిశీలించి వానిలో మార్పులు చేస్తుందా? మొదలైన విషయాలేమీ తెలియడం లేదు. ఒకవేళ ఈ సిఫారులను గురించి ప్రభుత్వానికి, ఈ మండలికి వివాదంవచ్చినప్పుడు పని ఎట్లా జరగవలసిఉంటుందో గూడా స్పష్టంగాలేదు. తెలంగాణా విషయంలో అటువంటి తగాదావస్తే, గవర్నరు పరిష్కరించాలని ంది. ఇక్కడ ఏమి చేస్తారు?

ఇట్లా ఈ మండలి ఏర్పాటు వ్యవహారం అస్పష్టంగా ఉండి, తిరిగి కొత్త సమస్యలకు దారి తీసేదిగా ఉంది అంతేగాక ఇప్పుడు ఉన్న జిల్లా అభివృద్ధి మండలులను కొంచెం విస్తరించి, మమేకంచేసి, ఈ మండలిని ఆలోచన చేసిన పద్ధతిగూడా ఇప్పటికి కనిపిస్తున్నది. అందువల్లకొంచెం లోతుగా ఆలోచిస్తే ఇక్కడ కొత్తగా జరుగుతున్నది ఏమీ లేదని వారు వీరు అనడానికి, విమర్శచేయడానికి వీలుఉంది.

అదే విధంగా ఈ మండలికి శాసనసభ సభాపతిని అధ్యక్షులుగా వేయడంగూడా విమర్శకు గురికావచ్చు. శ్రీ బి. విసుబ్బారెడ్డిగారికి ఆ పదవి అప్పగించారని ఎవరూ ఏమీ అనరు కాని శాసనసభ సభాపతిగా వున్నవారు ఇటువంటి మండలులకు అధ్యక్షులుగా ఉండటం ఎంతవరకు విపరీతం అన్నది విమర్శకు గురికావచ్చు. ననిపిస్తున్నది శాసనసభ సభాపతిఏమి, శాసన మండలి అధ్యక్షులేమి, పార్టీలకు, సర్వ అభిమానాదికాలకు దూరంగా ఉండాలి గనుక ఇటువంటిమండలులలో పాల్గొనరాదని, ఇప్పుడు ఈ మండలికి శాసనసభ సభాపతి అధ్యక్షులుగా ఉన్నందువల్ల ఆ పద్ధతికి భంగం వాటిల్లుతున్నదని ఎవరైన విమర్శించవచ్చు. ఇటువంటిపద్ధతే ఒకటి లేకపోతే ప్రణాళికా సంఘానికి లోక్‌సభ సభాపతి కూడా అధ్యక్షులు కావచ్చుగదా! ఈ మండలి ఏర్పాటు పద్ధతిని గురించి యోచన జరిగినప్పుడు ఇటువంటి విషయం స్ఫురించక పోవడం కొంత ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది.

తాడేపల్లిగూడెంలో పాల పప్పులలో పాలు

తాడేపల్లిగూడెం, అక్టోబరు 10 : తాడేపల్లిగూడెంలో [illegible] చేయబడుతున్న పాలపొడిలో [illegible] కిలో రూపాయి 1 కి 50 పైసలు మంచి 100 పైసలకు పెంచారు. పాల సరఫరా పెరిగినా, పాలు సరియైన ప్రమాణంలో వుండటంలేదు. పరిశుభ్రత పాటించని వారి యీ పరఫరా ప్రజలకుగాని, హోటల్స్‌కు గాని ప్రభుత్వ స్టాండర్డ్స్‌కు భిన్నంగా వుంటున్నది. కాబట్టి డిపార్టుమెంటువారు పాలకల్తీని బుజువు చేశారు. కల్తీ ఎక్కువగా వుంటూ వున్న పాలను తీసికొనుటకు పరవనగా హోటల్ యజమానులు గత వారంలో ఒకరోజు కాఫీ—భోజన హోటళ్లను 'బంద్' చేశారు. వారు వెంబరు పాల సప్లయిని, లేక రేటులో తగ్గింపును డిమాండ్ చేశారు.

పాలకుల విల్లరగా ఇంటి ఉపయోగము నకు తీసికొనుచున్న పాలన్నీ బాగా అసంతృప్తిగా వుంటున్నవి. 50 శాతం నీటిని పాలలో చేర్చుకున్నందున, పాలను పాలుగా వుపయోగించుటకుగాని, పెరుగుగా మార్చుకొనుటకుగాని వీలుపడుటలేదు.

ఈ సప్లయి విధానమును మెరుగుపరచుటకు ఎట్టిన ప్రజా పార్టీ నాయకుడు శ్రీ పి. క్షేత్రయ్య ప్రమేయం కల్గించుకుని, పాస్టెరీకరణ పూర్తి స్టాండర్డ్ పాలను సప్లయి చేయనిచో, హోటల్ యజమానులు పెరుగా రైతులనుంచి పాలు కొనుగోలు చేసికొంటారు సూచించారు.

తాడేపల్లిగూడెం పురపాలక సంఘంవారు ఈ లోపమును గర్హించి, జిల్లా కలెక్టర్ తగు చర్య తీసికొనుటకు, గత 30 వ తేదీ సమావేశములో అభ్యర్థన తీర్మానాన్ని ఆమోదించారు.

గాంధి సేవా సమితివారు పాస్టెరీకరించి పాలను పట్టణానికి సప్లయి యిచ్చుటలో విఫలమైనందుకు, పాస్టెరీకరణ తగు కర్య తీసికొని, నిక్కచ్చి పాలను సరఫరాలో ప్రజలకు అందించే నిర్వాటుచేయించవని శ్రీ కలెక్టివ్ డ్యూటీ రిజిస్ట్రార్‌ను, జిల్లా కలెక్టర్‌ను కరుతూ తీర్మానించారు.

—:o:—

జైన్ మతస్థుల హర్తాళ్

శ్రీ ధరంచంద్ బినాయకియా ప్రకటన

విజయవాడ, అక్టోబరు 10 : రాజస్థాన్‌లోని అజోర్‌జైన్ దేవాలయంలో అగస్టు 18 న జరిగిన దొంగతనాన్నిగూర్చి రాజస్థాన్ ప్రభుత్వం దర్యాప్తు చేయనందుకు నిరసనగా యిక్కడి జైన్ మతస్థులందరూ యాంఅహర్తాల్ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ జైన్‌మండలి ఉపాధ్యక్షులు శ్రీ ధరంచంద్ బినాయకియా ఒక ప్రకటన చేస్తూ, మండలిదేశమునిపారం ఆంధ్రప్రదేశ్‌లోని జైనసమస్తులకు వెంటిన పంపబడ్డాయి యానాడు మూసివేయబడ్డాయని పేర్కొన్నారు.

సముద్ర గర్భాలలో భారీ మారణాయుధసావరాలని పేధం

అమెరికా సూచనకు రష్యా అంగీకారం: జెనీవాసభకు సమిష్టిముసాయిదా సమర్పణ

జెనీవా, అక్టోబరు 10: ప్రపంచంలోని సముద్రగర్భాలలో అణ్వస్త్రాల ఏర్పాటుపై ఆంక్షలు విధించుటకు అమెరికా, రష్యాలు నిన్న ఒక కొత్త అంతర్జాతీయ ఆయుధ నిరోధక ఒప్పందాన్ని ప్రతిపాదించాయి.

ఈ రెండు దేశాలు తమ ప్రతిపాదనలను సమిష్టిగా జెనీవాలోని నిరాయుధీకరణ సభకు సమర్పించాయి.

అమెరికా, రష్యాలు గతంలో వేరువేరుగా ప్రతిపాదించిన ఒప్పందాల ముసాయిదాలపై కొన్ని నెలలపాటు తెరవెనుక జరిగిన ప్రయత్నాల ఫలితంగా యీ రెండు దేశాలు రాజీకి వచ్చాయి.

నిరాయుధీకరణ సభలో గత నెలలోజాలుగా నిరాయుధీకరణ సమస్యపై ఎవరూ ప్రసంగించలేదు.

ఈ సభ అమెరికా, రష్యాల ముసాయిదాను కూర్చి నారాపాటు చర్చించి, సమితి సర్వసభ్య సమావేశానికి నివేదిస్తుంది.

ప్రధాన రష్యా ప్రతినిధి అలెక్సీ లోషిన్ అమెరికా ప్రతినిధి జేమ్స్‌లెనార్డ్ కొత్తముసాయిదాను నిన్న నిరాయుధీకరణ సభలో ప్రతిపాదించారు.

సముద్రగర్భాలలో అణ్వస్త్రాల కార్యకలాపాలకు స్వస్తి చెప్పాలని గతమార్చిలో రష్యా ప్రతిపాదించిన తొలిముసాయిదాలో కోరింది. అంతేగాక సముద్ర గర్భాలలో భారీ ఎత్తున వినాశనంచేసే ఆయుధాలను మాత్రమే నిషేధించాలన్న అమెరికా ప్రతిపాదనకు ఇప్పుడు రష్యా అంగీకరించింది. ఈ నిషేధం నుంచి 12 మైళ్ళ సముద్ర తీరాన్ని మినహాయించాలన్న రష్యా ప్రతిపాదనను అమెరికా యింకా మించు అంగీకరించింది. సముద్రం అడుగున అణ్వస్త్రాల వలయాన్ని ఏర్పాటు చేసికోనలిగే దేశాలకు యీ మినహాయింపు వర్తిస్తుంది. ఈ వలయం మూడు మైళ్ళు మాత్రమే ఉండాలని గత మే నెలలో అమెరికా ప్రతిపాదించింది.

ప్రాంతీయ సముద్ర జలాలకు సంబంధించి 1968 జెనీవా ఒప్పందంలో పేర్కొన్న గరిష్ట పరిమితిని మించి సముద్ర గర్భంలో భారీ ఎత్తున వినాశనం చేసే ఆయుధాలన గాని, అణ్వస్త్రాలనగాని ఏర్పాటు చేయడాన్ని యీకొత్తముసాయిదా నిషేధిస్తోంది. ఇలాంటి ఆయుధాలను సముద్ర గర్భాలలో ప్రయోగాలు చేయడాన్ని కూడా యీ ఒప్పందంనిషేధిస్తోంది.

ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దేశాలు యీ ఒప్పందం నిషేధించే కార్యకలాపాలకు ఏ దేశానికి సహాయం చేయకూడదు.

ఆయాదేశాలు యీ ఒప్పందాన్ని పాటించడం పై అనుమానాలను రేకెత్తిస్తే, ఆ దేశాలు సముద్ర గర్భాలలో జరిగే కార్యకలాపాలను ఇతర దేశాలకు పరిశీలించే హక్కు ఉంటుంది. అయితే యీ పర్యవేక్షణవల్ల యీ కార్యకలాపాలలో జోక్యం చేసికోవడం జరగదు. పైగా అంతర్జాతీయ శాస్త్రవేత్తలు ఆయాదేశాల హక్కులలో కూడా జోక్యం ఉండదు.

—:o:—

గాంధి వ్యోతంపై చిత్రకళా ప్రదర్శనం

మాడరన్ స్టూడెంట్సు క్లబ్ నిర్వహణ

విజయవాడ అక్టోబర్ 10 : గాంధి పర్వతసంబ సహకారంతో మాడరన్ స్టూడెంట్స్ క్లబ్ విజయవాడవారు గాంధి పర్వతంపైన గాంధి శతజయంతి ఉత్సవ సందర్భంగా 2వ తేదీనుండి ఏర్పాటుచేసిన గాంధిజీ చిత్రకళా ప్రదర్శనం నిన్నటితో ముగిసింది.

గాంధిజీకి పిల్లలంటే అత్యంత ఆపేక్ష కాబట్టి ఈ చిత్రకళా ప్రదర్శనాన్ని ఒక 5 సంవత్సరాల బాలిక ప్రారంభోత్సవం చేయటం ఈ ప్రదర్శన నిర్వహణలో ఒక విశిష్టతగా పేర్కొనబడుతోంది.

గత 9 రోజులపాటు నేలపాటు ప్రజలు తిలకించిన ఈ ప్రదర్శనంలో గాంధిజీ జీవితానికి సంబంధించిన 80 ఫోటోగ్రాఫులు భారత విదేశ ప్రఖ్యాత చిత్రకారులు రచించిన 40 చిత్రాలేకాక స్థానిక కళాశాలల విద్యార్థులు క్లబ్ సభ్యులు రచించిన గాంధిజీ జీవిత ఘట్టాలకు సంభవించిన చిత్రాలు 15 కూడా ఉన్నాయి.

ఒక వెదురు బొంగు మీద గాంధి చిత్రపురు గాంధి పర్వతంపైని స్తూప సమీపాన ప్రత్యేక ఆకర్షణ పొందాయి. డా. కె ఎల్. రావు, మంత్రి వెంగళరావు, జి.ఎస్.రాజు మొదలగు ప్రముఖులు లేఖలు ఈ ప్రదర్శనం చూచి దాన్ని ఏర్పాటు చేసిన మాడరన్ స్టూడెంట్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. శ్రీయుతులు నాగభూషణం జలీల్‌ఖాన్ మొదలగువారు ఈ ప్రదర్శన నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధనక్తులు ప్రదర్శించారు.

—:o:—

అహమ్మదాబాద్‌లో సహాయ కార్యక్రమాలు

'ముగ్గురు వ్యక్తుల' ఆటంకం: గుజరాత్ మంత్రి వెల్లడి

అహమ్మదాబాద్, అక్టోబరు 10: ఇటీవలి మత కలహాలవల్ల నష్టపడిన కుటుంబాలవారు తమ స్వస్థలాలకు తిరిగి పోకుండా ఢిల్లీ నుంచి వచ్చిన 'ముగ్గురు వ్యక్తులు' అవరోధాలు కలిగిస్తున్నారని గుజరాత్ రెవిన్యూమంత్రి శ్రీ ప్రేమ్‌జీభాయ్ ఠాకర్ నేడిక్కడ తెలియజేశారు.

బారు గడ్డాలు పెంచిన ఈ ముగ్గురు వ్యక్తులు ఇంకా అహమ్మదాబాద్‌లోనే వున్నారని, వారి చర్యలపై నిఘా వుంచినందువల్ల పేర్లు వెల్లడించడానికి వీలుపడదని పత్రికా విలేకరితో మాట్లాడుతూ మంత్రి చెప్పారు.

కేంద్ర న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ యూనస్ సలీమ్‌తో తాను నిన్న ఫోనులో మాట్లాడానని, అహమ్మదాబాద్‌కు బయలుదేరి వెడుతున్న బాధిత కుటుంబాలవారు అధికారులు తమను బలవంతంగా పంపుతున్నట్లు స్టేషన్‌లో చెప్పారని, భయపడుతున్న పరిస్థితులలో వెళ్ళవద్దని సలహా యిచ్చినట్లు శ్రీ సలీమ్ తనతో చెప్పారని తెలియజేశారు.

సహాయక శిబిరాలలో వున్నవారిని బయటకు పోవలసిందిగా అధికారులు ఒత్తిడి చేస్తున్నట్లు వచ్చిన వార్తలు నిజం కాదని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఇలాంటి ప్రచారాలు చేయడం సముచితం కాదని శ్రీ ఠాకర్ పేర్కొన్నారు.

విదేశాలలో భారతీయ ఇంజనీర్‌లకు అవకాశాలు

ఢిల్లీలో జరుగనున్న కామన్వెల్త్ ఇంజనీరింగ్ సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 10

నవంబర్ 3న జరిగే కామన్వెల్తు దేశాల యింజనీరింగ్ సమావేశంలో భారతీయ యింజనీర్‌లకు విదేశాలలో వుద్యోగావకాశాలను చూపించే మార్గాలపై చర్చలు జరుగుతాయని తెలుస్తోంది.

ఈ కామన్వెల్తు ఇంజనీరింగ్ సమావేశాలు ఢిల్లీలో జరుగుతాయి. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభిస్తారు. 100 మంది దాకా దీనికి కామన్వెల్తు దేశాలన్నింటి నుంచి ప్రతినిధులు హాజరవుతారు. సమావేశం నాలుగు రోజులపాటు జరుగుతుంది.

"ప్రభుత్వరంగంలో ప్రధానంగా తీసుకోవలసిన పారిశ్రామికరంగాలు" అన్న విషయాన్ని ప్రధానంగా చర్చించడమేగాక ఈ సమావేశం తాలిపాలి భారత్‌లో ఏర్పాటు అవుతున్నది.

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ అనే సంస్థ సమావేశాలకు ఆతిథ్యం ఇస్తున్నది ఈ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎల్. గుప్తా తమ సంస్థ భారతీయ ఇంజనీర్లకు ఉద్యోగాలు లేకపోవటం పట్ల ఆందోళన చెందుతున్నదని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ సహకార సంస్థ వలన దాదాపు వరకు ఈ నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు.

—:o:—

ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం

విజయవాడ, అక్టోబరు 10 : ఆంధ్ర ప్రజాపార్టీ కార్యదర్శులు డా. ఎ. బి. నాగేశ్వరావు, డా. ప్రకాశచంద్ర తతపతి గారిలు ప్రకటిస్తున్నారు :

ఆంధ్రప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం ది 13—10—69 ఉదయం 10 గంటలకు విశాఖపట్నంలో శ్రీ పెప్పేట విశ్వనాథం అధ్యక్షతన శ్రీ వంబూరి రంగారావు ఇంట్లో శ్రీ కృష్ణాశ్రమం, వాల్తేరు రోడ్డు, మహారాణి పేటలో జరుగును. సభ్యులెల్లరూ విచ్చేయుగోరుచున్నాము.

రాజధానిలో బాష్పవాయువు

(1 వ పేజి తరువాయి)

జరిగిన సత్యాగ్రహంలో ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్.బి. గిరి, ఇంకా అనేకమంది ప్రజలు పాల్గొన్నారు. 'ప్రత్యేక తెలంగాణా తీసుకుంటాము, పోరాడి జయం సాధిస్తాము' అని సత్యాగ్రహులు నినాదాలు చేశారు. సత్యాగ్రహులందరూ తెలంగాణా జిల్లాల చిత్రపటాలను అంటించిన అట్టలను పట్టుకుని తిరిగారు.

రాజధాని నగరంలోని ప్రధాన వర్తక కేంద్రమైన ఆబిడ్స్ రోడ్డులోని నెహ్రూ విగ్రహం వద్ద ప్రజాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. నందన్‌మోహన్, నగర మేయర్ శ్రీ లక్ష్మీనారాయణ, శాసనసభ్యులు శ్రీ కె అమృతరెడ్డి, ఎం.ఎం. హషీమ్‌ల నాయకత్వాన సత్యాగ్రహం జరిగింది.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంవద్ద సత్యాగ్రహం ఆరంభించిన ప్రజాసమితి కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రావు రెడ్డి ఎం.ఎల్.సి. నాయకత్వం వహించారు. చార్మినార్ వద్ద ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. నరసింగరావు, నగర మాజీ మేయర్ శ్రీ జాతీరామ్‌ల నాయకత్వాన సత్యాగ్రహం జరిగింది.

నేటి సత్యాగ్రహం తర్వాత భవిష్యత్తు కార్యక్రమాన్ని గురించి నిర్ణయం తీసుకోడానికి తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం నేటి సాయంత్రం సమావేశమవుతున్నది. సమావేశం రేపు కూడా జరుగవచ్చు.

వివిధ మతాలవారి మధ్య విశ్వాసం

శ్రీ జి. ఎల్. నందా సూచన

అహ్మదాబాద్ అక్టోబర్ 10 : వివిధ మతాల ప్రజలలో విశ్వాసాన్ని కల్గించి, మతత్వం అనే వ్యాధిని నిర్మూలించే దృష్టితో సాంఘిక విద్యాబోధనకు విస్తృతమైన కార్యక్రమాన్ని చేబట్టవలసిన అవసరం కలదని డి. ఎస్. టి. యు. సి. నాయకుడు మాజీ కేంద్రమంత్రి శ్రీ జి. ఎల్. నందా నిన్న ఇక్కడి చెప్పారు.

అహ్మదాబాద్‌లోని ఇటీవలి అల్లర్ల అనంతర పరిస్థితి గురించి శ్రీ నందా తన అభిప్రాయాలను పత్రికా గోష్ఠిలో తెలియజేస్తూ, ప్రకటనలు, బహిరంగ సభలవల్ల ప్రజలలో అవసరమైన విశ్వాసాన్ని సృష్టించవలసి వస్తుందన్నారు. శాంతిసామరస్యాలను ఆకాంక్షించేవారందరూ మతకలహాలకు గురిఅయిన ప్రాంతాలకు వెళ్ళి కలహాలకు గురిఅయిన హిందూ ముస్లింలతో సమావేశం జరిపి వారి భయాందోళనకు కారణాలను తెలుసుకొని వారికి తగురక్షణ వుండేట్లు చూడాలని చెప్పారు.

అహ్మదాబాద్‌లో ముఖ్యంగా కార్మికుల మతిద్వేషానికి గురికావడం బాధాకరమని, ఇలాంటి అల్లర్లవల్ల చివరకు నష్టపోయేది వారేనని వారికి తెలియజేయడానికి డి. ఎస్. టి. యు. సి. ఒక కార్యక్రమాన్ని చేబట్టాలి దని ఆయన చెప్పారు.

—:o:—

విజయవాడలో దేవీ నవరాత్రి ఉత్సవం

విజయవాడ, అక్టోబరు 10 . విజయవాడలోని శ్రీ కనకదుర్గ మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో శ్రీ శరన్నవరాత్రి ఉత్సవాలు 12 వ తేదీనుండి 20 వ తేది వరకు నిర్వహింపబడతాయి. ప్రతిరోజూ పూజలు, ఉపన్యాసాలు, సంగీతకచ్చేరీలు, హరికథలు, నాట్య నాటక ప్రదర్శనాలు మొదలగు కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.

* * *

విజయవాడ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరస్వామివారి దేవస్థానం పాతశివాలయంలో శ్రీ దేవీనవరాత్రి మహోత్సవ కార్యక్రమం 12 వ తేదీనుండి 20 వరకు నిర్వహింపబడుతుంది. 12 వ తేదీ శ్రీ భ్రమరాంబాదేవిఅలంకారం, 13 వ తేది శ్రీ కామేశ్వరీదేవి అలంకారం, 14 వ తేదీ శ్రీ గజలక్ష్మీదేవి అలంకారం, 15 వ తేది శ్రీ గంగాదేవి అలంకారం, 16 వ తేది శ్రీ బాలత్రిపుర సుందరీదేవి అలంకారం, 17 వ తేదీ శ్రీ సరస్వతీదేవి అలంకారం, 18 వ తేదీ శ్రీ దుర్గాదేవి అలంకారం, 19 వ తేది మహిషాసురమర్దనీదేవి అలంకారం, 20 వ తేదీ శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకారం జరుగుతుంది.

ఈ తొమ్మిది రోజులు శ్రీ కుందుర్తి సత్యనారాయణమూర్తి చే అమ్మవారికి అలంకారాలు, శ్రీ జంబంధిపూడి కొండయ్యశాస్త్రిచే దేవీభాగవత పురాణం జరుగుతాయి.

ఈ సందర్భంలో శ్రీ గుడివాడ ప్రేరణ దంపతులచే శమీపూజా మహోత్సవం, శ్రీ బుద్ధ రాములు జ్ఞాపకార్థం వారి అభిమానులు ఉభయంలో శ్రీ భ్రమరాంబామల్లేశ్వరస్వామి వార్లకు బ్రహ్మోత్సవాన నగరోత్సవం జరుగుతాయి.

—:o:—

ఇండోర్ క్రికెట్ మ్యాచ్ : న్యూజిలాండుకు నాల్గు వికెట్ల విజయానికి 176 పరుగులు

ఇండోర్, అక్టోబర్ 10 : న్యూజిలాండ్ భారత క్రికెట్ బోర్డు అధ్యక్షుని XI జట్టు మధ్య నేడిక్కడ క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైనది.

న్యూజిలాండ్ జట్టు టాస్‌ను గెలుచుకొని బ్యాటింగ్ ప్రారంభించింది.

మొదటి ఇన్నింగ్స్‌లో నేడు టీ విరామ సమయానికి నాలుగు వికెట్లు నష్టానికి 176 పరుగులు తీసింది.

ఈ మ్యాచ్ మూడు రోజులపాటు జరుగుతుంది.

న్యూజిలాండ్ జట్టు నాయకుడు డవులింగ్, ఓజ్రేతో కలిసి మొదట బ్యాటింగ్ ప్రారంభించాడు. భోజన విరామ సమయానికి వారిద్దరూ 90 పరుగులు తీశారు.

న్యూజిలాండ్ జట్టులో డవులింగ్‌పోర్డ్, బర్గెస్, హేస్టింగ్స్, మిల్‌బర్న్, టర్నర్, ఓజ్రే, టేలర్, డుగాలీ, కొలింగ్ ట్రస్ట్‌లు అధ్యక్షుడు XI లో వండూహజారే (కెప్టెన్) గయుక్వాడ్, జయంతిలాల్, దాల్మియా, భాటియా, రోషి, విశ్వనాథ్, సోల్కార్‌దార్పే, సర్కార్, చక్రవర్తి ఉన్నారు.

దినఫలం

మాతృదిన వ్యవహారాలు : అక్టోబర్ 11 శనివారం—తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 12 ఆదివారం—మధ్యాహ్నం గం. 2—19 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది

ప్రయాణాలు : అక్టోబర్11శనివారం—తిథి మంచిదికాదు. మధ్యాహ్నం గం. 1—6 వరకు నక్షత్రం మంచిది. మృత్యు యోగం మంచిదికాదు. తరువాత మంచిదికాదు కాలయోగం మంచిదికాదు. 12 ఆదివారం—మధ్యాహ్నం గం. 2—19 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం గం. 12—59 వరకు నక్షత్రం మంచిదికాదు. పద్మయోగం మంచిది. తరువాత సామాన్యం. లంబయోగం మంచిదికాదు.

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : అక్టోబర్ 11— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమమీద పెరగాలి. కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగిపోవడంవలన చేజిక్కిన అవకాశాలను కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో మీకు మన్ననలు ఉపయోగించగల మార్పులు వస్తాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది. విలాస యాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

11-10-1969 శనివారం
శ 1891 ఆశ్వయుజ మాసం—19

మేషం

వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. ఇతరులమీద ఆధారపడి ఏ వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. భరణి నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వివాద కాంక్షేపాల్లో పాల్గొంటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

మిథునం

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి. బంధువులక సహాయం చేస్తారు. పునర్వసూ నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వృత్తిలో సాటివారి పోటీ ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. వివాద కాంక్షేపాల్లో పాల్గొంటారు. పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

సింహం

ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా పెనవేరుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సూతన విషయాలు తెలుసుకొంటారు. మఘా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

కన్య

వ్యాపారంలో లాభదాయం బాగా ఉంటుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలవలన చేస్తారు. అభిరుచ్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. హస్త నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. విశాఖ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ప్రయాణాలవలన చేస్తారు. మిత్రుల సహకారం లభించగలదు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. సాంఘిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉం

అంధుల బోధనకై 'మాట్లాడే పుస్తకం' పద్ధతి అమలు

ప్రపంచమండలి సిఫార్సు

న్యూఢిల్లీ, అక్టోబరు 10 : ప్రపంచ మంతటా అంధులకు విద్యాబోధన నిమిత్తం మాట్లాడే పుస్తకం పద్ధతిని అనుసరించాలని ప్రపంచ అంధుల సంక్షేమసంఘం నెదటి వృత్తిసంబంధమైన సమావేశం మొన్న సిఫార్సుచేసింది.

బిటన్, సోవియట్ యూనియన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, పెక్కు ఐరోపదేశాలలో అమలులోవున్న ఈ పద్ధతిని అమలు పరిచిన మొదటి ఆసియాదేశం భారత్.

ఆసియా సంఘం అధ్యక్షుడు శ్రీ శివాబోషి అసియా ప్రాంతపు నివేదిక సమర్పిస్తూ, బ్రెయిల్ లేఖన పట్టాలు, గణితశాస్త్ర పట్టాలువంటి చౌంగా, సాదాగా వుండే అంధుల బోధన పరికరాలను తమ దేశంలో ఉత్పత్తి చేసున్నట్లు తెలియజేశారు.

సహాయం, సాధనాల మార్పిడికి ఒకయన ఒక కార్యక్రమం ప్రతిపాదించారు. భారత్, పలేసియా, జపాన్, తైవాన్ దేశాలు వినియోగానికి, ఎగుమతులకు పెక్కురకాల సాధనాలు, ఉపకరణాలు తయారు చేస్తున్నాయి.

లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్ వెఖరి

శ్రీ భోలాపాశ్వాన్ వివరణ

పూర్ణియా, అక్టోబరు 10 :బిహార్ కాంగ్రెసులో లోక్‌తాంత్రిక్ కాంగ్రెసును విలీనం చేసుకునేటందుకు అఖిల భారత కాంగ్రెసు వాయకులుగాని, రాష్ట్ర నాయకులుగాని ఎట్టిప్రకటన చేయలేదు అని లోక్‌తాంత్రిక్ కాంగ్రెసు ఛైయిర్మన్. మాజీ బీహార్ ముఖ్యమంత్రి అయిన శ్రీ భోలాపాశ్వన్ అన్నారు.

ఈ కలయికను ప్రధాని సూచించారు. కాని స్థానిక నాయకులకు యిష్టంలేదని అని శ్రీ పాశ్వన్ అన్నారు. మాతో కనుక మిశ్రమ ప్రభుత్వం యేర్పాటు చేయదల్చుకుంటే రాష్ట్రశాసనసభ పార్టీనాయకత్వంలో మార్పు జరగాలని కూడా శ్రీ భోలాపాశ్వన్ చెప్పారు.

తెలంగాణ మంత్రులపై దర్యాప్తు సమస్య

నంబూదిపాద్ స్వదేశంవచ్చాక నిర్ణయం : అసెంబ్లీలో శ్రీమతి గౌరి ప్రకటన

త్రివేంద్రం, అక్టోబరు 10:

మంత్రులపై అవినీతి ఆరోపణల విషయంలో ప్రాథమికమైన కేసు ఉన్నదో లేదో మొదట నిర్ధారించకుండా ఈ ఆరోపణలపై దర్యాప్తుకు ఉత్తర్వు చేయడం సాధ్యం కాదని, మార్క్సిస్టు రెవిన్యూమంత్రి, కేరళ శాసనసభా నాయకురాలు శ్రీమతి కె. ఆర్. గౌరి నేడు రాష్ట్ర శాసన సభలో చెప్పారు.

ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ప్రభుత్వం ఈ విషయంలో మెతకగా వ్యవహరించడం లేదని, ముఖ్యమంత్రి తిరిగి వచ్చి ఈ సమస్య పరిశీలించడం కోసం ఎదురు చూస్తున్నదని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి, కె. ఎమ్. పి. కార్మికమంత్రి మినహా మిగతా మంత్రులందరిపైనా సభ్యులు పంపిన అవినీతి ఆరోపణలవివరాలు ప్రభుత్వానికి అందినవని ఆమె చెప్పారు.

ఒక మంత్రి వర్గాన్ని తొలగించడానికి మంత్రులందరిపైనా అవినీతి ఆరోపణలు చేయవలసిన అవసరం లేదని ఆమె అన్నారు. ముఖ్యమంత్రిపై ఆరోపణల విషయమై ప్రాథమికమైన కేసువుంటే మంత్రి వర్గం యావత్తు పోతుందని ఆమె చెప్పారు.

కె. టి. పి. ఆరోగ్య మంత్రిపై ఆరోపణల దర్యాప్తుకు రాష్ట్రశాసనసభ ఈ వరకే తీర్మానం చేసినందున, దర్యాప్తుకు ఉత్తర్వు చేయడానికి ప్రభుత్వం చర్య కైకొన్నదా అని తిరుగు బాటు కేరళ కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. ఎం. జార్జి ప్రశ్నించగా, తీర్మానంఆమోదింపబడినదా ? లేదా అన్నది వివాదాస్పద నిషయమని, ఏమైనా కొన్ని పద్ధతులను అనుసరించి మాత్రమే దర్యాప్తుకు ఉత్తర్వు చేయడం సాధ్యమని ఆమె జవాబిచ్చారు.

మత్స్యశాఖా మంత్రి విమర్శ

మార్క్సిస్టు కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ సి. గోవిందపిళ్లే రాష్ట్ర శాసన సభలో తమపై చేసిన ఆరోపణలు బాధ్యతా రహితమైన పని "అణుమాత్రమైనా సత్యం కాదని, ముస్లింలీగ్ మత్స్య శాఖామంత్రి శ్రీ కె. అవుకదర్ కుట్టి నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

తెల్లెచ్చేరీలో ప్రముఖ ముస్లిం నాయకుని అదుపులో వున్న మత్స్య సహకార సంఘానికి మూడు పడవలు మంజూరు చేయడంలో అవినీతి ఉన్నదన్న ఆరోపణలకు బదులిస్తూ, ఈ సంఘం ఒక ముస్లింలీగ్ నాయకుని అదుపులో వున్నదో లేదో తమకు తెలియదనిఆయన చెప్పారు.

బాధ్యతగల ఒక మార్క్సిస్టుశాసనసభ్యుడు సభ్యుడు "నిరాధారమైన ఆరోపణలు చేయడం, మార్క్సిస్టు నాయకుల "దీనమైన ఎత్తుగడ లను ప్రతిబింబిస్తున్నదని ఆయన విమర్శించారు.

మార్క్సిస్టుపార్టీ ప్రకటన

కేరళ ఐక్య సంఘటనలోని నాలుగుమార్క్సిస్టేతర పక్షాలు కాంగ్రెస్, కేరళ కాంగ్రెస్‌లతో సంబంధాలు వదులుకుని, అవినీతి ఆరోపణలపై దర్యాప్తు విషయంలో అదే కొలమానాన్ని అనుసరించినట్లయితే "ఈ ఆరుగు మంత్రులలోనైనా ఐక్యసంఘటనను 'రక్షించడం సాధ్యమేనని మార్క్సిస్టు పార్టీ తన తీర్మానంలో పేర్కొన్నది.

మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర సంఘం రెండు రోజులుగా జరిపిన సమావేశం నిన్న ముగిసింది.

కమ్యూనిస్టు పార్టీ, ముస్లింలీగ్, ఇ. ఎస్. పి., ఆర్. ఎస్. పి. పక్షాలు కాంగ్రెసు పార్టీ మద్దతుపై ఆధారపడి, "ప్రజా వ్యతిరేక స్వార్థ ప్రయోజనపరుల చేతుల్లోకి వెళ్లిపోతానివల్ల సంభవించేది ఐక్య సంఘటన, ఐక్య సంఘటన ప్రభుత్వాల నిచ్చిత్తి మాత్రమేనని మార్సిస్టు పార్టీ తన తీర్మానంలో పేర్కొన్నది.

మార్క్సిస్టు పార్టీ పట్ల తనకు గల వ్యతిరేకతను, కాంగ్రెసుతో స్నేహాన్ని కప్పి పుచ్చుకోవడానికే ఆ నాలుగు పార్టీలు శ్రీ వెల్లెంగట్టన్ పై దర్యాప్తుకు పట్టుబడుతున్నాయని తీర్మానం ఆరోపించింది.

కేరళ ప్రభుత్వం ప్రకటన

రాష్ట్ర ప్రణాళిక, ఆర్థిక శాఖల సిఫార్సులకు వ్యతిరేకంగా, మత్స్య శాఖామంత్రికి తెలియకుండా ముఖ్యమంత్రి ఒక పోలీస్ నివేదిక బృందానికికొంతడబ్బు చెల్లించారని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు "రాయద్దేశ్య పూరితం, అబద్ధం అని కేరళ ప్రభుత్వం నేడు ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నది.

ఎగుమతి అభివృద్ధి సంస్థ త్వరలో ఏర్పాటుకు నిర్ణయం

మంత్రి అంకినీడుప్రసాద్ వెలడి : జపాన్‌కు మిర్చి ఎగుమతులపై పరిశీలన

అంధ్రపత్రిక ప్రతినిధి

గుంటూరు, అక్టోబరు 10:

రాష్ట్రంలో ఉత్పత్తిఅయ్యే వివిధ సరకుల ఎగుమతికి అవకాశాలు కలుగజేసే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం త్వరలోనే ఎగుమతి అభివృద్ధిసంస్థను ఏర్పాటుచేయాలని నిశ్చయించిందని రాష్ట్ర వాణిజ్యశాఖామంత్రి శ్రీ పి. అంకినీడు ప్రసాద్ నేడిక్కడ చెప్పారు.

భారత పొగాకు పరిశ్రమ సంఘం సమావేశంలో శ్రీ అంకినీడు ప్రసాద్‌మాట్లాడుతూ యీ సంస్థకు అవసరమయ్యే పెట్టుబడిలో రెండు శాతం ప్రయివేటురంగం పెట్టగలదని, తమ కార్యక్రమం వివరించేందుకు యీ సంస్థలో వాణిజ్యవేత్తలకు ప్రాతినిధ్యం యిస్తారని చెప్పారు.

అమ్మకంకాకుండా ఉన్న పొగాకు నిల్వలను ప్రస్తావించి, యీ విషయాన్ని గురించి కేంద్రంతో తాము చర్చించగలమని, యీ నిల్వల విడుదలకు నిర్మాణాత్మకమైన సూచనలను అందజేయువలసిందని వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. వి. రత్నం వినతిపత్రాన్నిసమర్పిస్తూ ముడిపొగాకుపై ఎగుమతిసుంకాన్ని రద్దు చేయువలసిందనీ, అమ్మకంకాని పొగాకు నిల్వలపై వ్యాపారులకు ఏభై శాతం విలువమేరకు అడ్వాన్సులను ఇవ్వాలనీ కోరారు. నిల్వల అమ్మకం తరువాత యీ అడ్వాన్సులను వసూలు చేయాలని సూచించారు.

ఎగుమతిసుంకాన్ని రద్దు చేయాలనీ, ఇతర దేశాలకు వస్త్రపుల మార్పిడీ పద్ధతిపై పొగాకును అమ్మాలనీ, శ్రీ డి. ఆర్. పార్థసారథి, హాజీసిరిబహాన్‌ఖాన్ కోరారు.

మిర్చి ఎగుమతిదార్లతో సలహా

మిర్చిఎగుమతి దార్లసంఘం సమావేశంలో మంత్రిమాట్లాడుతూ మిర్చిసాగులోహా, ప్రాసెసింగ్‌లోనుసవీనపద్ధతులను అవలంబించవలసిందని కోరారు. అందువల్ల ఎగుమతికి అవకాశాలను పరిశీలించవచ్చునన్నారు. నేరుగా ఎగుమతి చేయడానికి స్థానిక వ్యాపారులకు అవకాశం ఇవ్వకుండా వారిని పెద్దపట్టణాలలోని పెద్దఎగుమతిదార్లు దళారులుగా విని యోగించుకుంటున్నందుకు మంత్రివారాన్ని వ్యక్తం చేశారు.

మన రాష్ట్రంనుంచి ఎగుమతి చేయడానికి విశేషమైన వస్తువులు 34 ఉన్నాయనీ, వీటి ఎగుమతికి అవకాశాలను పరిశీలించవలసి ఉన్నదని మంత్రి అన్నారు.

జపాన్‌కు మిర్చి ఎగుమతిరేగల అవకాశాలను పరిశీలించడానికి మూడు, నాలుగు నెలల్లో ఒక ప్రతినిధివర్గాన్ని ఆదేశం పంపమన్నట్లు మంత్రి వెల్లడించారు.

ఈ సభకు శాసన సభ్యుడు శ్రీ జి. రామస్వామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కె. శంకరరావు స్వాగతం చెప్పారు. డైరెక్టర్ శ్రీ జి. పాండురంగరావు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పిస్తూ, జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్యద్వారా సింహళానికి జరిగే కారం ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాంతీయకోటా కేటాయించాలని కోరారు. శ్రీ తల్లంబాపారావు, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ ఎన్. శ్రీ రామచంద్రమూర్తి, శ్రీ కె. కోటేశ్వరరావు మాట్లాడారు.

డెల్టాల్లో మురుగు కాల్వల మరమ్మత్తు

రెండవ పంటకు వీలు ఉండదని మంత్రి వెల్లడి

పిట్టలవానిపాలెం, అక్టోబరు 10 : బాపట్ల తాలూకా పిట్టలవానిపాలెం చుట్టు ప్రక్కల మురుగు కాలువలు పరిశీలించే నిమిత్తం సహకార చక్కెర జవుళిమిల్లు మంత్రి శ్రీయుతులు అవగాని భగవంతరావుగారు విచ్చేసిన సందర్భంలో గ్రామ సర్పంచ్ శ్రీ వేగేసిన సూరన రాజుగారు స్వాగతం చెప్పిరి.

తరువాత పెనుమత్స సుబ్బరాజుగారు, మంతెన రాధాకృష్ణంరాజుగార్లతో కలసి విజాంపట్నం రాయు నుండి మంతెన వారిపాలెం వరకు గారివాడకు దెబ్బతిన్న ప్రాంతములను పరిశీలించిరి. ఇప్పటికే మురుగునీరు పోక నాట్లుపోయని ప్రాంతములు పరిశీలించిరి.

సాయంత్రము బ్రహ్మాండమైన పూరేగింపు జరిపిరి.

తరువాత రహదారి బంగాళా ఎదుట బహిరంగ సభ జరిగింది. సభలో సన్మానములను జవాబుగా కేంద్ర ప్రభుత్వము నుండి 3 కోట్ల ఋణము అభించినదనియు ఆ ధనము కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొన్ని మురుగు కాలువలు త్రవ్వుటకు ప్రభుత్వము వారు నిశ్చయించినదనియు, ఇందులకుగాను రెండవ పంట మీదుగా పనులు జరుగుచున్నదనియు ఆ విషయమై కాలువ పరిశీలనలో రైతులతోను సంప్రదించి ప్రభుత్వము వారికి తెలుప వలసినదనియు చెప్పిరి.

రెండురూపాయల నిత్యజ్యోగారు సందర్భ సమర్పణ చేశారు.

శ్యూఢిల్లీ, అక్టోబరు 10: ప్రతిపక్ష నాయకులు పార్లమెంటులో మాట్లాడుతూంటే వారి సంభాషణలను వినుగా వినడం వారి ఇండ్లవద్ద సి. ఐ. టీలు నియోగించడం జరుగు తున్నట్లు వచ్చినట్లే వార్తలు సంబంధించి దేశీయాంగమంత్రిత్వశాఖవారు సమగ్ర ప్రకటనలో తెలియజేసింది.

నాంపూర్‌లో సైన్యం గస్తీ

షిల్లాంగ్, అక్టోబరు 10 : ఉత్తర అస్సామ్‌లోని నాంపూర్ పట్టణంలో ఇటీవల అల్లర్లు చెలరేగినందున కర్ఫ్యూ విధించారు.

కర్ఫ్యూ అమలులో ఉన్నప్పటికీ నిన్నరాత్రి దవర్జన్య సంఘటనలు జరిగినందున శాంతి భద్రతల రక్షణలో పౌర అధికారులకు తోడ్పడేందుకు సైనిక దళాలను నేడు పంపారు. ఈ విషయాన్ని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

తెలంగాణాపై అఖిల పక్ష ప్రతినిధుల సభ

కేంద్రం పరిశీలన : చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబరు 10: తెలంగాణా సమస్యపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసే సమస్యను కేంద్రం పరిశీలిస్తున్నదని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్నటిక్కడ పత్రికల వారితో చెప్పారు.

విలేకరుల ప్రశ్నలకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ తెలంగాణా సమస్య పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పాత భూతితో వ్యవహరించవలసి వున్నదన్నారు. ప్రశాంత పరిస్థితి ఏర్పడగానే సమస్య పరిష్కారానికి నీలుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుశాసనసభా పార్టీలో పక్షం నిర్ణయం సరిచేసి ఒక విశేషాధి ప్రస్తావించగా, ప్రశాంత పరిస్థితి నెలకొన్నటు మీరు భావిస్తున్నారా అని శ్రీ చవాన్‌ను ప్రశ్నించారు.

రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఈ విషయాన్ని పరిశీలించవలసి వుంటుందని మంత్రి బదులు చెప్పారు.

శాసనాలతయారీలో లాయర్ల సహాయం

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు రాష్ట్రపతి గిరి సూచన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, అక్టోబరు 10 : శాసనాలు తయారుచేయడంలో న్యాయవాదుల సేవలను వినియోగించుకొనవలసిందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒక విందు సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఈ సూచన చేశారు. యువకులైన న్యాయవాదులను దవర్యత తదితర సన్నివేశాలలో రిక్రూట్‌చేసుకోవాలని ఆయన అన్నారు. న్యాయవాదులు, న్యాయవాదివృత్తిలో రద్దీతగ్గించేందుకే కాక, స్వతంత్ర జీవనం సాగించగలిగేందుకుకూడా వ్యవసాయం, పరిశ్రమలవంటి వాటిని చేపట్టాలని రాష్ట్రపతి సూచించారు.

న్యాయవాది వృత్తిలో కొత్తగా ప్రవేశించినవారికి నిరుద్యోగులైన ఇంజనీర్ల సమంగా ఉపాధినిమిత్తం భత్యం చెల్లించాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ బాబుల్‌రెడ్డి చేసిన సూచనపట్ల రాష్ట్రపతి సమ్మతి చూపలేదు. న్యాయవాదులు వస్త్రోత్పత్తికి దోహదంచేసేవర్గంలో చేరరని శ్రీ గిరి అభిప్రాయపడ్డారు.

రాష్ట్రపతి గిరి ఢిల్లీకి ఆగమనం

